క్లుప్తంగా

నియామకం



రాజేందర్

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా సాదం రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయనకు పార్టీ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, మండల ఉపాధ్యక్షుడు పుట్ట కిరణ్‌రెడ్డి ఆదివారం నియామకపత్రాన్ని అందజేశారు.
కల్యాణం నిర్వహిస్తామని తెలిపారు.

కడియం అభిమానుల సంబురాలు



స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె డాక్టర్ కడియం కావ్య హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంపై స్థానిక ఎస్సీకాలనీకి చెందిన కడియం అభిమానులు, బీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జై కడియం, జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధికి కేరాఫ్ అయిన కడియం శ్రీహరి ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తారని నమ్మకం ఉందన్నారు. తమ సంపూర్ణ మద్దతు కడియంకేనని, ఆయన వెంటే మేము అంటూ నినాదాలు చేపట్టారు. చింత శామ్యూల్, చింత జోసెఫ్, జీడి రమేష్‌కుమార్, సింగపురం యాదయ్య, జీడి ప్రసాద్, సింగపురం రవి, గడ్డం ఎల్లయ్య, సున్నం యాదగిరి, తాటికొండ వినయ్, వెంకటయ్య, జయపాల్, రవి, ఎల్లేష్, ప్రవీణ్, రవి, క్రాంతి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పంచాంగం ఆవిష్కరణ

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో తెలుగు సంవత్సరాది -2024 పంచాంగాన్ని గురు మధనానంద సరస్వతి పీఠం ఆస్థాన పీఠాధిపతి మధవానంద సరస్వతి ఆదివారం ఆవిష్కరించారు. ఇటీవల శివైక్యం పొందిన అయినవోలు అనంతమల్లయ్య శర్మ సిద్ధాంతి రూపొందించిన పంచాంగాన్ని ఆశ్రమ పెద్దలతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో మధుసూదనానంద సరస్వతి, పీఠం ఆస్థాన నిర్వాహకులు పార్నంది రఘురామ వర్మ, ప్రసాద్‌శర్మ, అయినవోలు సాయికృష్ణ శర్మ, రాధాకృష్ణ శర్మ పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని ఆయా ఉద్యోగ సంఘాల జేఏసీ బాధ్యులు కోరారు. ఈమేరకు సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాంను హైదరాబాద్‌లో ఆదివారం వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. సుమారు 25 ఏళ్లకుపైగా యూనివర్సిటీలో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమను క్రమబద్ధీకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆయా కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ బాధ్యులు డాక్టర్ విష్ణువర్ధన్, రాయికంటి సురేష్‌కుమార్, డాక్టర్ శాగంటి శ్రీనివాస్, నాగుల శివప్రసాద్, దయాకర్, డాక్టర్ సుదయ్య, సంగాల రాజమౌళి ఉన్నారు.

నేడు బీఆర్‌ఎస్ వరంగల్ పార్లమెంట్ స్థాయి సమావేశం

హన్మకొండ: బీఆర్‌ఎస్ వరంగల్ పార్లమెంట్ స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. ఉదయం 10గంటలకు హసన్‌పర్తి చింతగట్టులోని కేఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరు కానున్న సమావేశానికి వరంగల్ పార్లమెంట్ పరిధిలోని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

క్రీస్తు చూపిన మార్గంలో నడవాలి



స్టేషన్‌ఘన్‌పూర్: ప్రార్థన చేస్తున్న ఫాదర్లు



దేవరుప్పుల బాలయేసు హైస్కూల్‌లో ప్రార్థన చేస్తున్న మతగురువు



రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్ చర్చిలో..



తరిగొప్పుల: సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



బచ్చన్నపేట చర్చిలో..

స్టేషన్‌ఘన్‌పూర్: ఏసుక్రీస్తు చూపిన మార్గంలో అందరూ పయనించాలని విచారణ గురువు ఫాదర్ అగస్టీర్‌రెడ్డి అన్నారు. ఏసుక్రీస్తు పునరుత్థానం చెందిన రోజుగా క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఈస్టర్ పర్వదిన వేడుకలను డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈస్టర్ సందర్భంగా స్థానిక ఆర్‌సీఎం చర్చిలో క్రైస్తవులు ప్రార్థనలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సింగపురం దయాకర్, సంఘ పెద్దలు సింగపురం రాజయ్య, చింత శ్రీనివాస్, తాటికొండ మధు, సింగపురం వెంకటయ్య, నాగయ్య, తాటికొండ అనీత, రాజ్‌కుమార్, సింగపురం రవి, చంద్రమౌళి, మారెపల్లి ప్రసాద్, ఆకారపు అశోక్, గుండె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్, ఫతేషాపూర్ గ్రామాలకు చెందిన క్రైస్తవులు ఇబ్రహీంపూర్ సువార్త బాపిస్ట్ చర్చిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు. అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని ప్రార్థనలు చేశారు. పాస్టర్ నల్ల సుకుమార్ క్రైస్తవులకు ఈస్టర్ సందేశం ఇచ్చారు. పసులాది రాకేష్, మనోహర్, అఖిల్, అదాం, ఆనందం, జీస్టినా, సహస్ర, పాలిన, అపరంజిని, జాన్సి పాల్గొన్నారు.

బాలయేసు హైస్కూల్‌లో..

దేవరుప్పుల: మండల కేంద్రంలోని బాలయేసు హైస్కూల్‌లో ఈస్టర్ పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ ఫ్రాన్సిస్ జాన్ మాట్లాడుతూ ఈస్టర్ పర్వదిన విశిష్టత తెలుపుతూ ఏసుక్రీస్తుని సమాధి చేసిన తర్వాత మూడు రోజులకు మళ్లీ ప్రాణాలతో బయటికి రావడం జరుగుతుంది. ఆ తరువాత మళ్లీ 40 రోజుల వరకు భూమిపై నివసించి తిరిగి స్వర్గ ప్రాప్తి పొందే క్రమంలో ఈరోజు ఈస్టర్ పండుగ నిర్వహించుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు పాల్గొన్నారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

బచ్చన్నపేట: ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక సంఘ పాస్టర్ సోలోమాన్, రవిజాన్, దైవాజ్ఞురాలు మార్త, సంఘ పెద్దలు అల్వాల జీవరత్నం, అల్వాల రమేష్, స్వామిదాస్, ఈర్మియా, మర్క్, కరుణాకర్, జోసఫ్, కర్రె అన్వేష్, నవీన్, పైస రాజశేఖర్, లాజర్, ఆనందం మహిళలు సువార్త, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పుల: మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చి తల్లి సంఘంలో మత గురువులు ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫాదర్ పీటర్, సంఘ పెద్దలు కాత దేవదానం, చెన్నూరి సత్యానందం, ఎడ్ల నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన మార్కెట్ మాజీ చైర్మన్



స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు అన్నం బ్రహ్మారెడ్డి హైదరాబాద్‌లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు.

పల్లగుట్టలో మల్లన్న కల్యాణ ఉత్సవాలు షురూ



పుట్ట మట్టిని తీసుకొస్తున్న కుంచాల కుటుంబీకులు

చిల్పూరు: పల్లగుట్ట గ్రామంలో మల్లన్న కల్యాణ ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజైన ఆదివారం కుంచాల కుటుంబీకుడు, ఒగ్గు కళాకారుడు కరుణాకర్ ఆధ్వర్యంలో పుట్ట మట్టిని ఇంటికి తీసుకవచ్చి పుట్ట కమ్ముట (మట్టితో పుట్ట చేయడం) కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కుంచాల సంపత్‌రాజు, యాదగిరి, రాజయ్య, రాజ్‌కుమార్, నాగరాజు మాట్లాడుతూ ప్రతీ ఏడాది వంశ పారంపర్యంగా కుంచాల కుటుంబ సభ్యులందరం కలిసి మల్లన్న కల్యాణం, పట్నాలు వేస్తామన్నారు. నేడు (సోమవారం) మల్లన్న కల్యాణం నిర్వహిస్తామని తెలిపారు.

మాజీ సీఎం కేసీఆర్‌కు ఘనస్వాగతం



లింగాలఘణపురం: జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తున్న నాయకులు

లింగాలఘణపురం: ఎండిపోయిన వరి పంటలను పరిశీలించేందుకు దేవరుప్పుల మండలం మాదాపురం తండాకు వెళ్తున్న మాజీ సీఎం కేసీఆర్‌కు ఆదివారం నెల్లుట్ల వద్ద స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని నాయకులు ఘనస్వాగతం పలికారు. బస్సుకు ఎదురుగా వెళ్లి జై కేసీఆర్.. జైజై కేసీఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ బస్సులో నుంచి అభివాదం చేస్తూ చేతులు ఊపగా బస్సులో ఉన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్వాగతం పలుకుతున్న నాయకుల పేర్లను ఆయనకు తెలుపగా వారికి ప్రత్యేక నమస్కారాలు తెలిపారు. అంతకు ముందు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తదితరులు దేవరుప్పులకు వెళ్తూ నెల్లుట్ల వద్ద కొద్దిసేపు ఆగి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎంపీపీ జయశ్రీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాసు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ చేవెల్లి సంపత్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం, నాయకులు కుమార్, నాగేందర్, చిట్ల ఉపేందర్‌రెడ్డి, రాజు, వీరయ్య, శేఖర్, మహిళ నాయకురాలు భాగ్యలక్ష్మి ఉన్నారు.

పరామర్శ



దేవరుప్పుల: మండలంలోని కడవెండిలో మృతి చెందిన ఎరువ మోహన్‌రెడ్డి, జీపీ సిబ్బంది బాషిపాక అంజయ్య మృతదేహాలకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మండల నాయకులు వేర్వేరుగా నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, దరగాని కోటేశ్వరరావు, కాసారపు ధర్మారెడ్డి, ఓడపల్లి రవి, బీసీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గణేష్, నాగరాజు, వెంకన్న, యాకస్వామి,రెడ్డి రాజుల రమేష్, రాజేందర్, భాస్కర్, సుధీర్, పసునూరి సుధాకర్, సంపత్ పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ మండల నాయకులు సాయిలు, మండల కోఆప్షన్ సభ్యులు మాజర్, తాటిపెల్లి మహేష్, నగేష్, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

‘ఇందిర’కు సముచిత స్థానం కల్పించాలి



మాట్లాడుతున్న జగదీష్‌చందర్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: పార్టీ అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటామని, అయితే గత పదేళ్లుగా పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో పార్టీ కోసం పనిచేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరకు అధిష్టానం సముచిత స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్ రెడ్డి కోరారు. ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా తాము కట్టుబడి ఉంటామని, గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉండి పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. కష్టకాలంలో నియోజకవర్గంలో పార్టీకి పెద్దదిక్కుగా ఇందిర పనిచేసిందని, డాక్టర్ రాజయ్య, కడియం శ్రీహరిలపై పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయిందన్నారు. నియోజవకర్గంలో పార్టీ కోసం మొదటి నుంచి పనిచేసిన నాయకులు, కార్యకర్తలను గుర్తించాలని, పార్టీ కష్టకాలంలో ఉన్నా మనోనిబ్బరంతో పార్టీ కోసం పాటుపడిన వారికి సముచితస్థానం కల్పించాలని ఆయన కోరారు. నాయకులు దిలీప్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, కోళ్ల రవి, మేకల నరేందర్, సురేష్, చింత ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, ఐలపాక శ్రీను, మారపాక వసంత్, చింత జ్యోత్స్న, గట్టు పద్మ తదితరులు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి



లోడీ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన వర్మీకంపోస్ట్ పిట్స్

తరిగొప్పుల: రసాయన ఎరువుల వాడకం పూర్తిగా తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు అడుగువేయాలని లోడీ సాంఘిక సేవాసంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం.బాలశౌరి సూచించారు. సంస్థ ఆధ్వర్యంలో మానోస్ యూనిదాస్ సహకారంతో సంస్థ డైరెక్టర్ ఫాదర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి ఆదేశానుసారం మండలంలోని పలు గ్రామాల్లోని రైతుల వ్యవసాయం బావుల వద్ద వర్మీకంపోస్ట్ పిట్స్ నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ రైతులు పంటల సాగుకోసం పూర్తిగా రసాయనిక ఎరువులు మాత్రమే వినియోగిస్తున్నారని, తద్వారా భూసారం తగ్గిపోవడమే కాకుండా, పండించిన పంటలు తినడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. వర్మీకంపోస్ట్ పిట్స్‌లలో ఆవుపేడ, చెత్త ఒక్కోవరుసలో వేసుకొని కొన్ని నీళ్లు చల్లి కుళ్లిపోయేలా చేయడంతో వానపాముల ద్వారా సేంద్రియ ఎరువు తయారవుతుందన్నారు. దానిని ఎరువులుగా వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ,సిబ్బంది కనకం రవీందర్, భూక్య బిచ్చ, తిరుమల, రమేష్ పాల్గొన్నారు.

కేసీఆర్ పర్యటనకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు



కొడకండ్ల: ధరావత్‌తండాకు వెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



బచ్చన్నపేట: మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో నాయకులు

కొడకండ్ల: దేవరుప్పుల మండలం ధరావత్‌తండాలో ఎండిన పంటల పరిశీలనకు మాజీ సీఎం కేసీఆర్ వచ్చిన సందర్భంగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ ఆధ్వర్యంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తరలి వెళ్లారు. పంటలకు నీరందక ఎండిపోతున్న రైతులు తల్లడిల్లుతున్న నేపథ్యంలో కేసీఆర్ పంటలను పరిశీలించి రైతుల్లో మనోధైర్యాన్ని నింపారని రామోజీ అన్నారు.

బచ్చన్నపేట: దేవరుప్పుల మండలంలోని ధరావత్ తండాలో ఎండిన పంటలను మాజీ సీఎం కేసీఆర్ పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా మండలం నుంచి నాయకులు తరలివెళ్లారు. పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్, మండల అధ్యక్షులు బొడిగం చెంద్రారెడ్డి, నాయకులు ఇర్రి రమణారెడ్డి, గంగం సతీష్‌రెడ్డి, చల్ల శ్రీనివాస్‌రెడ్డి, సిద్దులు, సందీప్, ఆజామ్, గోవర్ధన్‌రెడ్డి, చారి తదితరులు ఉన్నారు.

ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ తదితరులు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ఈనెల 22 నుంచి 25వ తేదీవరకు నిర్వహించనున్న ముదిరాజ్‌ల కులదైవమైన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పెద్దమ్మతల్లి-ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్‌ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామంలో పెద్దమ్మతల్లి అమ్మవారి దేవాలయం నిర్మాణం పూర్తి చేసుకున్నామని, ఎంతో వైభవోపేతంగా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం చేయడానికి సంకల్పించినట్లు తెలిపారు. గ్రామ పెద్దలు, కులపెద్దలు, గ్రామస్తుల సహకారంతో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోయుక్తంగా కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ లింగనబోయిన శ్రీనివాస్, మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మునిగెల రమేష్, కార్యదర్శి అన్నెపు యాకయ్య, డైరెక్టర్లు తొడెంగల ఐలయ్య, లింగనబోయిన రవి, అన్నెపు రాములు, పిట్టల నాగరాజు, లింగనబోయిన ఎల్లయ్య, సోమయ్య, నాగయ్య, కుమారస్వామి, గ్రామ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు అన్నెపు రమేష్, డైరెక్టర్లు, గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

ఖిలా వరంగల్: శాంతి భద్రతల పరిరక్షణకే తమ ధ్యేయమని వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ అన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా ఏకశిల కొండపై ప్రార్థనలు చేసేందుకు క్రైస్తవులకు అనుమతి లేదని తెలిపారు. ఎన్నికల నిబంధనలను ప్రతిఒక్కరూ విధిగా పాటించాలని ఏసీపీ సూచించారు. అవాంచనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఖిలా వరంగల్ మధ్యకోటలోని ఏకశిల చిల్డ్రన్ పార్కులోని ఏకశిల కొండపై మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన పోలీసుల బందోబస్తును ఏసీపీ నందిరామ్‌నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల నేపథ్యంలో ఎవరూ మతకలహాలు సృష్టించవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై గోవర్ధన్, మున్నీరుల్లా సిబ్బంది ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

పాలకుర్తి: మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాల 1984-85 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో ఈరవెన్ను మాజీ సర్పంచ్ కొమురోజు సోమన్న, పూర్వ విద్యార్థులు బచ్చు శ్రీనివాసులు, ఎనగందుల భూపాల్ రెడ్డి, పసునూరి నాగేశ్వర్, బెల్లి కుమార్, వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, రోజా, రమణి, శారద, మంజుల తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు తప్పుతున్న నేతలు



శనివారం కాంగ్రెస్‌లో ఆదివారం చేరిన బాలునాయక్ బీఆర్‌ఎస్‌లో..

దేవరుప్పుల: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని జోరందుకున్న పార్టీ ఫిరాయింపుల పర్వంలో అగ్రనేతలు మొదలుకొని గ్రామస్థాయి నేతలు నిర్దిష్ట రాజకీయాలను విస్మరించి పట్టాలు తప్పుతున్నది విదితమే. ఐతే ఇందుకు భిన్నంగా మండలంలోని దేవునిగుట్టకు చెందిన బీఆర్‌ఎస్ మండల నాయకుడు, మాజీ సర్పంచ్ బానోత్ బాలునాయక్ శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో చేరారు. కాగా ఆదివారం కేసీఆర్ పర్యటన సందర్భంగా బీఆర్‌ఎస్ మండల నాయకులతో కలిసి జై కేసీఆర్ నినాదంతో కనబడడం కొసమెరుపు.